

25 గ్రామాల్లో 9048 ఓపి నమోదు

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్షలో గురువారం 25 గ్రామాల్లో నిర్వహించిన శిబిరాల్లో ఐదు గంటల వరకూ 9048 ఓపి నమోదైందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.శర్మిష్ట తెలిపారు. వీరిలో మహిళలు 5077 మంది, పురుషులు 3971 మంది ఉన్నారు. ఆరోగ్య పరీక్షల అనంతరం 125 మందిని మెరుగైన వైద్యం కోసం వివిధ ఆసుపత్రులకు రిఫర్ చేశామన్నారు. వివిధ అనారోగ్య సమస్యలున్న 9020 మందికి ఉచితంగా మందులు అందించామన్నారు. ఏలూరు నరసింహరావుపేట అర్బన్ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షలో 183 ఓపి నమోదు కాగా వారిలో 131 మంది మహిళలు, 52 మంది పురుషులు ఉన్నారని, మరో 14 మందిని మెరుగైన వైద్యం కోసం ఆయా ఆసుపత్రులకు రిఫర్ చేశామని తెలిపారు. వివిధ అనారోగ్య సమస్యలున్న 183 మందికి ఉచితంగా మందులు అందజేశారు.

ఎండలు.. తెగుళ్లు..!

- వరి పంటపై ఎండాకు తెగులు విజృంభణ
- 25 రోజులుగా వానజాడ కరువు
- వేసవిని తలపిస్తున్న ఎండలు
- దిగుబడిపై రైతులు ఆందోళన
- మరోపక్క ఎలుకల దాడితో ఉక్కిరిబిక్కిరి
- భారంగా పెట్టుబడులు
- మెట్టలోనూ సాగునీటికి తప్పని ఇబ్బందులు



వరిపైరును ఆశించిన ఎండాకు తెగులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

వర్షాల్లేక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గడిచిన 25 రోజులుగా రెండు జిల్లాల్లోనూ వానజాడ లేకుండా పోయింది. వేసవి తరహాలో ఎండలు కాస్తుండటంతో జనజీవనం ఇబ్బందులతో పాటు, పంటలపైన తీవ్ర ప్రభావం చూపుతోంది. వర్షాల్లేకపోవడంతో వరిపంటకు తీవ్రనష్టం వాటిల్లుతుందని రైతులు చెబుతున్నారు. ప్రస్తుత ఖరీఫ్‌లో పశ్చిమ, ఏలూరు జిల్లాలో దాదాపు నాలుగు లక్షలకుపైగా ఎకరాల్లో రైతులు వరిసాగు చేపట్టారు. ప్రస్తుతం వరిపైరు పొట్టదశకు చేరుకుంది. తీవ్ర ఎండలకు ఎండాకు తెగులు వరిపంటపై విజృంభిస్తోంది. దీంతో రైతులు కోసైడ్, ప్లాంటోమైసిన్, కాఫర్ ఆక్సిక్లోరైడ్ వంటి పురుగు మందులను పిచికారీ చేస్తున్నారు. పురుమందులకు రూ.వేలకు వేలు ఖర్చవుతుండటంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఎండాకు తెగులు కారణంగా దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని అన్నదాత ఆందోళన చెందుతున్నాడు. ప్రస్తుత దశలో వానాలు కురిస్తే పంటకు బాగుంటుందని, ఈనిక తర్వాత ఎండలు కాస్తే ఉపయోగం ఉంటుందని రైతులు చెబుతున్నారు. ఈఏడాది వర్షాలు సరిగా కురవలేదు. వర్షాకాలం నాలుగునెలల్లో జులై మినహా, జూన్, ఆగస్టు, సెప్టెంబర్ మూడునెలల్లోనూ లోటువర్షపాతం నమోదైంది. వర్షాల్లేకపోవడంతో వరిపంట ఏపుగా పెరగలేదు. ఇప్పుడు తెగుళ్ల చుట్టుముట్టడంతో అన్నదాత తీవ్ర ఆందోళనకు గురవుతున్నాడు. చీడపీడలకు తోడు ఎలుకల దాడితో రైతులు విలవిల్లాడుతున్నాడు. ఎలుకుల వల్ల పంట దిగుబడిపై ప్రభావం చూపనుండటంతో రైతులకు ఏంచేయాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది. ఇదేవిధంగా వాతావరణ పరిస్థితులు ఉంటే దోమపోటు సైతం పెరిగే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు.

ఈ ఏడాది రైతులు పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టారు. ఇప్పటికే ఎకరాకు రూ.25 వేల వరకూ ఖర్చుచేశారు. మరో రూ.25వేలకుపైగా పెట్టుబడి పెట్టాలని రైతులు చెబుతున్నారు. ఎండల తీవ్రత కారణంగా దిగుబడి తగ్గితే తీవ్ర నష్టంతప్పదని రైతులు గుబులు చెందుతున్నారు. ఖరీఫ్‌లో కనీసంగా ఎకరాకు 40 బస్తాల దిగుబడి వస్తే రైతులు కొంతలో కొంత ఊరటచెందుతారు. దిగుబడి 30 బస్తాలు మాత్రమే వస్తే మాత్రం తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తోంది.

మెట్టప్రాంతంలో సాగునీటి కష్టాలు

ఏలూరు జిల్లాలోని మెట్టప్రాంత రైతులు సాగునీటి కష్టాలతో ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు లేకపోవడంతో సాగునీటికోసం పూర్తిగా బోర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. లోటువర్షపాతం కారణంగా భూగర్భజలాలపై తీవ్ర ప్రభావం పడింది. బోర్ల నుంచి సరిగా నీరు రావడంలేదని రైతులు చెబుతున్నారు. దీనికి తోడు వ్యవసాయానికి ఇచ్చే తొమ్మిది గంటల కరెంటు ఇవ్వకుండా కోతలు పెడుతున్నారు. రోజుకు ఐదారు గంటలే కరెంటు ఇస్తుండటంతో లబోదిబోమంటున్నారు. దీంతో మెట్టప్రాంతంలోనూ వరిపంట ప్రమాదంలో పడింది. దీంతో ఖరీఫ్‌సాగు ఎలా గట్టెక్కుతుందోనన్న భయం అన్నదాతను వెంటాడుతోంది. ముఖ్యంగా కౌలురైతుల పరిస్థితి మరింత అగమ్యగోచరంగా మారింది.

కాలనీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంఎల్‌ఎలు, అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు

సమర్థవంతంగా సంక్షేమ పథకాల అమలు

- చేబ్రోలులో జగనన్న కాలనీ ప్రారంభంలో ఎంఎల్‌ఎ ఆళ్ల నాని
- వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం జగన్
- సామూహిక గృహ ప్రవేశాలు చేసిన లబ్ధిదారులు

ప్రజాశక్తి - ఉంగుటూరు

సమర్థవంతంగా ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలను సిఎం జగన్ అమలు చేస్తున్నారని మాజీ ఉపముఖ్యమంత్రి, ఏలూరు ఎంఎల్‌ఎ ఆళ్ల నాని అన్నారు. చేబ్రోలులో జగనన్న కాలనీ ప్రారంభోత్సవం ఉత్సాహభరితవాతావరణంలో గురువారం సాగింది. లబ్ధిదారులు సామూహికంగా గృహ ప్రవేశాలు చేపట్టారు. తొలుత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆళ్ల నాని ఆవిష్కరించారు. ఉంగుటూరు ఎంఎల్‌ఎ పుప్పాల వాసుబాబు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా సామర్లకోట నుంచి వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి కాలనీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం సందేశాన్ని అందరూ వీక్షించారు. ఈ సందర్భంగా ఆళ్ల నాని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అనేక ఇబ్బందులున్నప్పటికీ పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను దిగ్విజయంగా అమలు చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. కరోనా తదితర విపత్కర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకిచ్చినమాటను నిలబెట్టుకుంటూ సామాజిక పెన్షన్లు, చేయూత, రైతు భరోసా, అమ్మఒడి, వాహన మిత్ర, సున్నావడ్డీ వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. సొంతిల్లు అనేది ఒక కుటుంబానికి జీవితం అని అలాంటి కలను సాకారం చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద కుటుంబాలకు రాష్ట్రవ్యాప్తంగా 30.75 లక్షల ఇళ్ల స్థలాలను అందించడమే కాకుండా నవరత్నాలు-పేదలందరికి ఇళ్లుకింద శరవేగంగా సుమారు 22 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. తొలిదశలో ఐదు లక్షల ఇళ్లను ప్రస్తుతం ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. సరైన గృహవసతి లేక ఇబ్బంది పడుతున్న పేదప్రజలు గౌరవప్రదంగా జీవించే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో ఇప్పటికే ఆరు వేల కుటుంబాలకు ఇళ్లస్థలాలిచ్చారని, మరో ఆరు వేల మంది ఇళ్ల స్థలాలు ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారని ఉంగుటూరు ఎంఎల్‌ఎ పుప్పాల వాసుబాబు తెలిపారని, వీటిని కూడా త్వరలో మంజూరు చేస్తామని సిఎం చెప్పారన్నారు. ఇళ్ల నిర్మాణంలో జిల్లాలో ఉంగుటూరు నియోజకవర్గం ప్రథమంలో ఉండటం ఎంఎల్‌ఎ వాసుబాబు సమర్థతకు నిదర్శనమన్నారు.

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో ఇళ్ల స్థలాల కోసం రూ.458.63 కోట్లతో 984 ఎకరాలను సేకరించామన్నారు. జిల్లాలో పిఎంఎవై అర్బన్ కింద 83,825, పిఎంఎవై గ్రామీణ కింద 15,049 ఇళ్లు మంజూరు చేశామన్నారు. పిఎంఎవై అర్బన్ కింద 778 లే అవుట్లలో 59,045 మందికి ఇళ్ల మంజూరు చేశామన్నారు. ప్రతిలబ్ధిదారునికి సిమెంట్, ఇసుక, ఐరన్, కిటికీలు తదితర సామగ్రి మార్కెట్ ధరకన్నా తక్కువగా ఇచ్చారన్నారు. ఇళ్లు స్వయంగా నిర్మించుకోలేని వారికి ఆప్షన్-3 ద్వారా కాంట్రాక్ట్ ద్వారా ఇళ్లు నిర్మించే వెసులుబాటు కల్పించామన్నారు. ఇళ్ల లబ్ధిదారుల్లో ఎస్‌హెచ్‌జి మహిళా సభ్యులకు రూ.35 వేలు చొప్పున 72,106 మందికి రుణసదుపాయం కల్పించామన్నారు. ఇప్పటికే 25,325 ఇళ్ల నిర్మాణం పూర్తికాగా వచ్చే డిసెంబరు నాటికి మరో 25 వేల ఇళ్లు పూర్తిచేయాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. 686 లేఅవుట్లలో రూ.141 కోట్లతో నీటి సదుపాయాన్ని, రూ.85 కోట్ల విలువైన విద్యుత్ సదుపాయాన్ని కల్పించామన్నారు. పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ ఉంగుటూరు నియోజకవర్గంలో ఆరు వేల ఇళ్లు మంజూరు కాగా ఇప్పటికే 3500 ఇళ్ల నిర్మాణం పూర్తిచేశామని మిగిలిన 2500 ఇళ్లు డిసెంబరునాటికి పూర్తి చేస్తామన్నారు. ఇళ్ల నిర్మాణాలకు కృషిచేసిన ఇంజినీరింగ్ అసిస్టెంట్లు కళ్యాణి, నాగరాజు, డిఇ సోమేశ్వరరావు, ఎఇ రమాకాంత్‌ను వాసుబాబు అభినందించారు. ఎంఎల్‌ఎ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ ఇళ్లస్థలం మంజూరై ఇప్పటివరకూ ఇళ్లు నిర్మించుకోని వారు తైవాన్ టెక్నాలజీతో తక్కువ ఖర్చుతో ఇంటిని నిర్మించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొల్లేరు ప్రాంతంలో భూమి దిగబడే అవకాశం ఉన్నందున ఇళ్లస్థలాన్ని నాలుగు అడుగుల నుంచి ఎనిమిది అడుగుల వరకూ మెరక చేసుకునే అవకాశం కల్పించిన కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జెడ్‌పి ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాదరావు, దెందులూరు ఎంఎల్‌ఎ కొఠారు అబ్బయ్యచౌదరి, డిసిఎంఎస్ ఛైర్మన్ వేంద్ర వెంకటస్వామి, టిటిడి బోర్డు సభ్యులు పెదబాబు, ఎంపిపి గంటా శ్రీలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యులు కొరిపల్లి జయలక్ష్మి, సర్పంచి రాందే లక్ష్మీసునీత, ఎంపిటిసి సభ్యులు రాయి లక్ష్మి, ఎం.నాగమణి, హౌసింగ్ ఇన్‌ఛార్జి పీడీ ఆర్.విజయరాజు, పలువురు ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, వైసిపి నాయకులు, ఎంఆర్‌డి బలరాం, గంటా ప్రసాదరావు, దొంతంశెట్టి సత్యనారాయణ, ఆర్‌డిఒ ఖాజావలి, డ్వామా పీడీ పి.రాము, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి.సాల్మన్‌రాజు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపుపై ప్రజాబ్యాలెట్

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

విద్యుత్ ఛార్జీల పెంపుతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పట్టణ కన్వీనర్ పసల సూర్యారావు, సిపిఐ మండల కార్యదర్శి జెవి.రమణరాజు అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్‌లో ప్రజాబ్యాలెట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాబ్యాలెట్‌కు ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. మొత్తం 483 ఓట్లు రాగా వీటిలో విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా 481 ఓట్లు, అనుకూలంగా రెండు ఓట్లు వచ్చినట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాల పేరుతో విద్యుత్ ఛార్జీలను ట్రూ అప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు, విద్యుత్ సుంకం, ఫిక్స్‌డ్ ఛార్జీలు, సర్ ఛార్జీలు, అదనపు డిపాజిట్ల పేరుతో ప్రజలను మోసం చేస్తూ బిల్లులు వసూలు చేస్తూ ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. విద్యుత్ రంగాన్ని ప్రయివేటు వ్యక్తులకు అప్పగించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను, రైతులను పావులుగా వాడుకుంటున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విద్యుత్ సంస్కరణలు కేంద్ర ప్రభుత్వం మద్దతుతో కేవలం మన రాష్ట్రంలోనే అమలు చేయడం అన్యాయమన్నారు. ఒక్క యూనిట్ విద్యుత్ వాడిన తన ఇంటికి రూ.322 రూపాయలు విద్యుత్ బిల్లు వచ్చిందని దీంతో ప్రజలను విద్యుత్ ఛార్జీల ద్వారా ఏ విధంగా దోచేస్తున్నారో అర్థం చేసుకోవచ్చని సిపిఎం పట్టణ కన్వీనర్ పసల సూర్యారావు తెలిపారు. ప్రజలంతా విద్యుత్ ఛార్జీలు పెంపునకు వ్యతిరేకంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చల్లారి మాణిక్యాలరావు, వంగా గోపి, మాబు సుభాని, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కుంచె వసంతరావు, మండల కమిటీ సభ్యులు బాలయేసు, నాగరాజు, హనుమంతు, గట్టయ్య పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో..

కొయ్యలగూడెం : ప్రజలపై విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఆపాలని కోరుతూ కొయ్యలగూడెంలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ప్రజా బ్యాలెట్‌తోనే కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలను గద్దె దించుతామని సిపిఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సిపిఐ, సిపిఎం, వామపక్ష పార్టీల పిలుపుమేరకు కొయ్యలగూడెంలో జమ్మి శ్రీనివాసరావు, సిపిఎం మండల కార్యదర్శి శుక్లబోయిన రాంబాబు ఆధ్వర్యంలో ప్రజా బ్యాలెట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, 200 యూనిట్ల వరకూ అందరికీ ఉచిత విద్యుత్ ఇస్తామని వైసిపి మాట ఇచ్చి నిలబెట్టుకోలేకపోయిందని విమర్శించారు. వివిధ రూపాల్లో విద్యుత్ భారాలు మోపారన్నారు. శుక్లబోయిన రాంబాబు మాట్లాడుతూ వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించి రానున్న కాలంలో సబ్సిడీ ఎత్తివేయాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో రెండు కోట్ల విద్యుత్ వినియోగదారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టడానికి టెండర్లు పిలిచారన్నారు. అధాని తదితర కార్పొరేట్లకు ఈ కాంట్రాక్టు కట్టబెట్టారని తెలిపారు. మీటర్లు రైతుల, వినియోగదారుల పాలిట ఉరితాళ్లు గా మారనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు, ఇళ్ల నర్సయ్య, కట్ట మహాలక్ష్మయ్య, మట్ట రామకృష్ణ, వెలగల రామారావు, ప్రత్తిపాటి గంగరాజు, ఎస్.శివకుమార్, ఇ.గోపి, రాచూరు దుర్గారావు, మర్రి త్రిమూర్తులు, పిల్ల తంబారావు, ఎం.సురేష్, చెక్కిరెడ్డి సోమరాజు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి: ప్రజలకు భారంగా మారిన విద్యుత్ ఛార్జీలు తగ్గించి, అప్రకటిత కరెంట్ కోతలు ఎత్తివేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో రవి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేశాయని విమర్శించారు. అధిక కరెంటు బిల్లుల భారంతో పేదలు తీవ్రఇబ్బందులు పడుతున్నారని, మరోపక్క కరెంటు కోతలతో అల్లాడిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రత్యామ్నాయ విధానాలతో సిపిఎం రానున్న రోజుల్లో అనేక కార్యక్రమాలు రూపొందించిందని తెలిపారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిఎన్‌విడి.ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారానికి రానున్న రోజుల్లో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం బుట్టాయగూడెం కార్యదర్శి తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో నేవీ బేస్ క్యాంప్ ఏర్పాటు పేరుతో గిరిజన చట్టాలకు తూట్లు పొడిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ క్యాంప్ నిర్మాణాన్ని ఒప్పుకునేది లేదని, అందుకు గిరిజనులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మండలంలో భూ పోరాటాలు స్థానిక సమస్యలపై మండల కమిటీ మరిన్ని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, ఎన్‌వి.అప్పారావు, రాజమండ్రి దానియేలు, చిట్టి బొమ్మ కొండలరావు, తెల్లం వంశీ పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో..

ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

స్కూల్ ఫీజు చెల్లించలేదని విద్యార్థి ధీరజ్‌ను విద్యార్థుల ముందు అవమానించి బయట నిలబెట్టిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంయుక్త ఆధ్వర్యంలో కొయ్యలగూడేనికి చెందిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థి ధీరజ్ కనపడలేదని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.సూర్యకిరణ్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాలు విద్యార్థి వివరాలు తెలుసుకోవడానికి స్కూల్‌కి వెళ్లామని తెలిపారు. ఈ పర్యటనలో విద్యార్థి ధీరజ్‌ను స్కూల్ యాజమాన్యం ఫీజు చెల్లించలేదని పరీక్షలు రాయనివ్వకుండా విద్యార్థుల ముందు అవమానించి బయటఎండలో నిలబెట్టారని తోటి విద్యార్థుల ద్వారా తెలిసిందన్నారు. ఇలాంటి యాజమాన్య వైఖరిని ఖండించారు. విద్యార్థుల ముందు అవమానించడంతో ధీరజ్ మానసిక ఆవేదనకు గురై కనబడకుండా వెళ్లిపోయాడని తల్లిదండ్రులు ఆవేదనతో ఇచ్చిన ఫిర్యాదుపై జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ, డిఎస్‌పి, సంబంధిత విద్యాశాఖ అధికారులు విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై చర్య లు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వెంకటరాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు యశ్వంత్, మణి పాల్గొన్నారు.

'వైసిపి గెలుపునకు కృషి'

ముదినేపల్లి: వైసిపిని మరోసారి అధికారంలో తీసుకువచ్చేందు కృషి చేస్తామని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సేవ నాగజగన్‌బాబూరావు అన్నారు. గురువారం ఆయన ముదినేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ వైసిపి కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన పిలుపుమేరకు పార్టీ కార్యాలయానికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని, ఎంఎల్‌సి చీఫ్‌విప్ లేళ్ల అప్పిరెడ్డిని, రాష్ట్ర అధికార ప్రతినిధి అంకంరెడ్డి నారాయణమూర్తిని కలిసి కైకలూరు నియోజకవర్గంలో దూలం నాగేశ్వరరావు, ఆయన కుమారులు తమ మీద, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ముస్లిము మైనార్టీల మీద పెట్టిన అక్రమ కేసుల విషయాన్ని వివరించామన్నారు. దీనిపై వారు తమకు హామీ ఇచ్చారని, విచారణ చేసి కైకలూరు నియోజకవర్గంలో న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారన్నారు. సజ్జలను కలిసిన వారిలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ఏసుపోగు దానియేలు, నల్లగంటి వెంకట పద్మావతి ఉన్నారు.

గిట్టుబాటు ధర కోసం ఉద్యమం

- ధాన్యం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించాలి
- ఆయిల్ పామ్ టన్ను గెలలకు రూ.18వేలు, కొబ్బరి వెయ్యి కాయలకు రూ.15 వేలు ధర ఇవ్వాలి
- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య డిమాండ్

ప్రజాశక్తి - ఏలూరు

రైతులు కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరల కోసం ఉద్యమం చేపట్టాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. గురువారం ఏలూరులోని సిఐటియు జిల్లా కార్యాలయం హాలులో రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ సంక్షోభం-గిట్టుబాటు ధరలు- ధాన్యం కొనుగోలు సమస్యలు అంశంపై జిల్లాస్థాయి రైతు సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహ అధ్యక్షత వహించారు. జిల్లాలో రైతాంగ సమస్యలను చర్చించి పలు తీర్మానాలను ఆమోదించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వి.కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధానాల ఫలితంగా వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ నష్టాలతో అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి లాభసాటిగా మార్చే విధానాలు రాకపోతే రైతు మునుగడే ప్రశ్నార్థకంగా మారిపోతుందని చెప్పారు. ఈ పరిస్థితుల్లో రైతు రక్షణ కోసం ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. రైతులు కష్టపడి పండించిన పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధర కల్పించాలన్నారు. ఈ మద్దతు ధరలు అమలుకు చట్టం తేవాలని కోరారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆయిల్ పామ్ టన్ను గెలలకు రూ.18 వేలు, కొబ్బరి వెయ్యి కాయలకు రూ.15 వేలు కనీస ధర కల్పించాలని కోరారు. రైతాంగ సమస్యలపై రైతు సంఘం దశలవారీగా చేపడుతున్న ఉద్యమంలో రైతులందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.జలపాలు, సహాయ కార్యదర్శులు కట్టా భాస్కరరావు, బొడ్డు రాంబాబు, సీనియర్ నాయకులు జి.ప్రసాదరావు, కౌలు రైతుల సంఘం జిల్లా కన్వీనర్ కె.అప్పారావు, జిల్లా కోకన్వీనర్ వి.శ్రీరామచంద్రమూర్తి, కొబ్బరి రైతు సంఘం నాయకులు గుడిబండి రమేష్ రెడ్డి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సున్నా వెంకట్రావు, వాడవల్లి రామారావు, ఘంటా పాపారావు, బొప్పుడి రాంబాబు వివిధ మండలాల నుంచి వచ్చిన రైతులు, రైతు సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

రోడ్డు ప్రమాదంలో ఐటిఐ విద్యార్థి దుర్మరణం

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

అతివేగం ఓ విద్యార్థి నిండు ప్రాణాలను బలిగొంది. అతివేంగా వెళ్తున్న ద్విచక్ర వాహనం, ఆటో ఎదురెదురు ఢీకొనడంతో ఓ విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన పెదవేగి మండలం వంగూరు సమీపంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వంగూరుకు చెందిన బెల్లాని ఉదయ్ కిరణ్ (19) ఏలూరులోని ఐటిఐ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అతనితో కలిసి చదువుతున్న స్నేహితుడు చరణ్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై జానంపేట వైపునుంచి ఏలూరు కళాశాలకు ఉదయం బయలుదేరారు. జానంపేట శివారు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ఆటో వీరిని ఢీకొంది. ఈ ప్రమాదంలో ఉదయ్ కిరణ, చరణ్ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వారిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఉదయ్‌కిరణ్ మార్గమధ్యలోనే మృతిచెందినట్లు ధృవీకరించారు.

ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాలి

ప్రజాశక్తి - నిడమర్రు

ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గవర సత్యనారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భువనపల్లి గ్రామసచివాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలో రెండు పూటల పని విధానం రద్దు చేయాలని కోరారు. కార్మికులు పనిచేసే చోట టెంట్, తాగునీరు, మెడికల్ కిట్, కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సచివాలయ కార్యదర్శి విజయ్‌కుమార్‌కు వినతిని అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీను, ఏటుకూరు సత్యనారాయణ, ధర్మయ్య, గుడ్ల రామకృష్ణ పాల్గొన్నారు.

చింతలపూడి : ఉపాధి హామీ చట్ట పరిరక్షణకు ఈనెల 18న ఏలూరులో జరుగుతున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని యండపల్లిలో ఉపాధి హామీ కార్మికులను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు డి.సత్యనారాయణ, సిపిఎం మండల కన్వీనర్ రామిశెట్టి సత్యనారాయణ కోరారు. ఎండపల్లిలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీలతో మాట్లాడారు. సదస్సును జయప్రదం చేయలని కోరారు.

14, 15 తేదీల్లో ఎస్ఐ అభ్యర్థులకు రాత పరీక్ష

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ఏలూరు రేంజ్ పరిధిలో ఈనెల 14, 15 తేదీల్లో నిర్వహించే ఎస్ఐ అభ్యర్థుల రాత పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేశామని, అయితే ఉద్యోగాలిప్పిస్తామని ఎవరైనా మోసపూరితమైన మాటలు నమ్మొద్దని ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్ సూచించారు. ఏలూరు నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎస్ఐ అభ్యర్థులకు నిర్వహించే రాత పరీక్ష ఏర్పాట్ల నిమిత్తం ప్రత్యేక కార్యక్రమాన్ని గురువారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా ఎస్‌పి మేరీ ప్రశాంతి, అదనపు ఎస్‌పి ఎంజెవి.భాస్కర్‌రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ కొద్దిరోజుల క్రితం ఏలూరు రేంజ్ పరిధిలో నిర్వహించిన దేహదారుఢ్య పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి మెయిన్స్ పరీక్షలు ఈనెల 14, 15 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నారని ఆయన తెలిపారు. ఈ పరీక్షలను ఏలూరు రేంజ్ పరిధిలో ఏలూరు నగరంలో నిర్వహిస్తున్నారన్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ పరీక్షలకు మొత్తం నాలుగు పేపర్లుంటాయని ఆయన తెలిపారు. ఈ పరీక్షలు ఒక్కొక్క పేపర్‌కు మూడు గంటల సమయం ఉంటుందని మొదటి పేపరు మొదటి రోజు ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ రెండో పేపరు మొదటిరోజు మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకూ ఉంటాయని తెలిపారు. రెండో రోజు కూడా ఇదే సమయాలను మిగిలిన రెండు పేపర్లకూ కొనసాగిస్తారని తెలిపారు. ఏలూరు నగరంలో మొత్తం ఐదు పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షలకు ఏలూరు రేంజ్ పరిధి నుండి మహిళా, పురుష అభ్యర్థులు 4162 మంది హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ పోలీసు నియామక రాత పరీక్షలకు పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు.

పరీక్షా కేంద్రాలివే...

సిఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కళాశాల వట్లూరు, సిఆర్‌ఆర్ పాలిటెక్నిక్ కళాశాల వట్లూరు, సిఆర్‌ఆర్ మహిళా కళాశాల వట్లూరు, సిఆర్‌ఆర్ అటానమస్ డిగ్రీ కళాశాల ఏలూరు, సెయింట్ థెరిస్సా కళాశాల గవరవరం

మూడో రోజుకు విద్యావాలంటీర్ల దీక్ష

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

మండలంలోని కోట రామచంద్రపురం ఐటిడిఎ కార్యాలయం ఎదుట మాతృభాష విద్యా వాలంటీర్లు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మూడో రోజు గురువారం కొనసాగాయి. నాలుగు నెలల బకాయి వేతనాలివ్వాలని, విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి చివరి వరకూ విధుల్లో కొనసాగించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలంటూ వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు ఈ దీక్షలకు మద్దతు తెలిపారు. వైసిపి మండల ఉపాధ్యక్షులు సోదెం సుధాకర్ మద్దతు తెలిపి విద్యావాలంటీర్లకు అండగా ఉంటామని ప్రకటించారు. వారి న్యాయమైన సమస్యలకు ప్రభుత్వం త్వరితగతిన పరిష్కారం చూపుతుందని హామీ ఇచ్చారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

చింతలపూడి : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహశీల్దార్ కృష్ణజ్యోతి తెలిపారు. మండలంలోని లింగగూడెం ఆర్‌సిఎంపి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని, చిన్నతనం నుంచి విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని తెలిపారు. విద్యార్థులకు పుస్తక పఠనాలతో పాటు జనరల్ నాలెడ్జ్ కూడా నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఒ సంయుక్త ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు దిగవల్లి విద్యార్థులు ఎంపిక

నూజివీడు రూరల్ : మండలంలోని దిగవల్లి గ్రామ జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులు జిల్లాస్థాయి ఆటల పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఆర్.శోభారాణి తెలిపారు. తమ విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి సాధించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం శోభారాణి గురువారం మాట్లాడుతూ తమ విద్యార్థులు చదువు, ఆటపాటలు, సృజనాత్మక శక్తి వంటి అంశాలలో ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సహచర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు ఘన సన్మానం

నూజివీడు రూరల్ : పట్టణంలోని ఎంప్లాయీస్ కాలనీలోని సచివాలయం వద్ద 3, 4 సచివాలయాలకు చెందిన వాలంటీర్లను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ గురువారం మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం జగన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ప్రజలకు చేరువైనట్లు తెలిపారు. ఎంఎల్‌ఎ మేక వెంకట ప్రతాప్ అప్పారావు ఆదేశాలతో ప్రజలకు ఎంతో సేవ చేస్తున్న వాలంటీర్లను సన్మానం చేశామని తెలిపారు.

నూజివీడు - శ్రీశైలం బస్సు సర్వీస్ ప్రారంభం

నూజివీడు రూరల్ : పట్టణంలోని ఎపిఎస్‌ఆర్‌టిసి బస్టాండ్ నుంచి గురువారం శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సు సర్వీసును ఎంఎల్‌ఎ మేక వెంకట ప్రతాప్ అప్పారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం ప్రత్యేకమైన బస్సు సర్వీసును ఏర్పాటు చేశామన్నారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయడం సిఎం జగన్ వల్లే సాధ్యమైందన్నారు. ఈ సౌకర్యాన్ని భక్తులందరూ వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

ఉంగుటూరు : నారాయణపురం అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భీమడోలు లిక్విడ్ సానిటరీ వేర్ ఇండియా లిమిటెడ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్, ఎక్సెలెంట్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టికె.విశ్వేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి జీవిత లక్ష్య నిర్దేశానికి అనుభవజ్ఞుల సూచనలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో లిక్విడ్ ఇండియా లిమిటెడ్ ఉద్యోగులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చేవూరు సొసైటీ మాజీ అధ్యక్షులు రంగారావు మృతి

ముదినేపల్లి : మండలంలోని చేవూరు సొసైటీ మాజీ అధ్యక్షులు పాతూరి రంగారావు(63) గుండెపోటుతో బుధవారం రాత్రి మృతిచెందారు. చేవూరు గ్రామ సర్పంచిగా, గ్రామ సొసైటీ అధ్యక్షులుగా రెండు దఫాలుగా పైగా ఆయన పని చేశారు. రంగారావు మరణ వార్త తెలుసుకున్న మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, గ్రామ సర్పంచి వి.లక్ష్మి, సొసైటీ అధ్యక్షులు వి.సుబ్బారావు అంజలి ఘటించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

నేరాలు - ఘోరాలు

పది మందికి జరిమానా

నూజివీడు రూరల్ : బహిరంగ ప్రదేశాల్లో సిగరెట్లు తాగుతున్న 10 మంది వ్యక్తులకు జరిమానా విధించామనిరూరల్ ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. పట్టణ పరిధిలో పలు కిరాణా షాపులను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిగరెట్, పాన్ పరాగ్, గుట్కా, ఖైనీ అమ్మకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. దీనిలో భాగంగా 8 షాపులపై కేసులు నమోదు చేశామని తెలిపారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

నూజివీడు రూరల్ : మండలంలోని గొల్లపల్లి గ్రామంలో గురువారం కుటుంబ కలహాల నేపథ్యంలో వ్యవసాయ కూలీ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధిత బంధువుల సమాచారం మేరకు గ్రామానికి చెందిన కంచర్ల నాగరాజు(34), శివ పార్వతికి ఐదేళ్ల క్రిందట వివాహమైంది. వీరిద్దరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. దీంతో మనస్థాపం చెందిన నాగరాజు ఇంటి వద్ద పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గ్రామస్తులు గమనించి 108 వాహనంలో నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీనివాసరావు అదృశ్యం

ముసునూరు : తమ కుమారుడు కనిపించడం లేదని మండలంలోని చింతలవల్లి గ్రామస్తులు ముసునూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతలవల్లి శివారు గోగులంపాడు గ్రామానికి చెందిన గంగుల సత్యనారాయణ కుమారుడు గంగుల శ్రీనివాసరావు ఈనెల 1వ తేదీన మధ్యాహ్నం మూడు గంటల సమయంలో తమ తోటలో జాడు గడ్డి కోయడానికి వెళ్లుతున్నానని ఇంటిలో చెప్పి వెళ్లారన్నారు. తిరిగి ఇంటికి రాకపోవడంతో గ్రామమంతా వెతికినా దొరక్కపోవడంతో ఫిర్యాదు చేశారన్నారు. ఎస్‌ఐ యం.కుటంబరావు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆరోగ్యంపై భరోసా.. జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి - మండవల్లి

రాష్ట్రంలోని పేదలందరికీ ఆరోగ్యంపై భరోసా కల్పించే విధంగా సిఎం జగన్ ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమం తీసుకువచ్చారని కైకలూరు నియోజకవర్గం ఎంఎల్‌ఎ నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని పెరికెగూడెం గ్రామ సచివాలయం పరిధిలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఆగస్టు అది విష్ణు, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సర్పంచి పెరుమాళ్ల పద్మ, జిల్లా వైసిపి సేవాదళ్ అధ్యక్షులు బలే నాగరాజు పాల్గొన్నారు.

ఉంగుటూరు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఈనెల 13న నారాయణపురం ప్రభుత్వ కాలేజీలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామంలో వాలంటీర్లు, ఆరోగ్య కార్యకర్తలు సర్వే చేసి 355 మందికి టోకెన్లు ఇచ్చారు. గ్రామస్తులు కూడా సద్వినియోగం చేసుకోవాలని వైసిపి మండల కన్వీనర్ మరడ మంగారావు కోరారు.

నూజివీడు రూరల్ : మండలంలోని మీర్జాపురంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కృష్ణాజిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ గుడిమెట్ల కృష్ణంరాజు పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎల్లారావు, ఎంపిడిఒ విజయకుమార్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముదినేపల్లిలోని వైవాక గ్రామంలోని సురక్షలో ఎంఎల్‌ఎ డిఎన్‌ఆర్

ముదినేపల్లి : జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు ఎంతో మేలు చేకూరుతుందని ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని వైవాక గ్రామ సచివాలయం వద్ద గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపిపి సిహెచ్ సునీత, గ్రామ సర్పంచి నున్న పద్మావతి, పాల్గొన్నారు.

ముసునూరు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని జెడ్‌పిటిసి డాక్టర్ ప్రతాప్, వైస్ ఎంపిపి కోటగిరి రాజనాయనలు పేర్కొన్నారు. గురువారం మండలంలో కాట్రేనిపాడులోని పాఠశాల నందు సర్పంచి గద్దల సుహాసిని మోహనరావు, తహశీల్దార్ దాసరి సుధ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాఘవ కృష్ణకుమారి, ఎంపిటిసి సూర్యదేవర నాగమంజుల శ్రీనివాసరావు, మండల వైసిపి అధ్యక్షులు మూల్పూరి నాగవల్లేశ్వరరావు పాల్గొన్నారు.

టి.నరసాపురం : మండలంలోని తెడ్లం గ్రామంలోని ఆర్‌సిఎం స్కూల్‌లో డాక్టర్ ఆర్.ఫణీంద్ర బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షలో జంగారెడ్డిగూడెం డిఎల్‌పిఒ ఎండి రజావుల్లా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మంగా కుమారి, ఎంపిటిసి బండి సుబ్బారావు, డాక్టర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

హెల్త్ క్లినిక్ ప్రారంభం

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం గ్రామంలో సుమారు రూ.24 లక్షలతో హెల్త్ క్లినిక్ సెంటర్‌ని పోలవరం ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు ప్రారంభించారు. అనంతరం కొత్త రామయ్యపేట జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలు ఉచిత సేవలను సద్వినియోగం కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుంకర వెంకటరెడ్డి, ఎంపిడిఒ జి.శ్రీను, తహశీల్దార్ బి.సుమతి, జెడ్‌పిటిసి కలుమ్ హేమకుమారి, వైసిపి మండల కన్వీనర్ బుగ్గ మురళీకృష్ణ, సర్పంచి పొడుం పుష్ప పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో భానుకిరణ్ ప్రతిభ

ప్రజాశక్తి - ముసునూరు

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో గోపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వై.భానుకిరణ్ ఆడటం చాలా సంతోషకరంగా వుందని ప్రధానోపాధ్యాయులు ఎల్‌విఎస్.నాగేంద్రరావు తెలిపారు. గురువారం మండలంలోని గోపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ విద్యార్థిని ఉపాధ్యాయులు అందరూ ఘనంగా అభినందించారు. ఈనెల 7, 8, 9 తేదీలలో కడప జిల్లాలోని మైదుకూరులో జరిగిన రాష్ట్ర స్థాయి ఆటల్లో ఆడి ప్రతిభ కనబర్చడం చాలా ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో యం.వెంకటేశ్వరరావు, ఇతర ఉపాధ్యాయులు తమ అభినందనలు తెలిపారు.

అర్బన్ మార్కెట్‌తో మహిళాభివృద్ధి

జంగారెడ్డిగూడెం : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అర్బన్ మార్కెట్‌తో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మున్సిపల్ కమిషనర్ పి.భవాని ప్రసాద్ తెలిపారు. గురువారం పురపాలక సంఘం ప్రాంగణంలో స్వయం సహాయక సంఘాల మహిళలచే అర్బన్ మార్కెట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్‌లు ముప్పిడి అంజి, కంచర్ల వాసవి రత్నం పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావు మృతికి సంతాపం

బుట్టాయగూడెం : సిపిఐ బుట్టాయగూడెం మండల కార్యదర్శి సోదేం వెంకటేశ్వరరావు మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ తెలిపారు. వెంకటేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందడం పట్ల సిపిఎం మండల కమిటీ తరుపున సంతాపాన్ని తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు కైకరం విద్యార్థులు ఎంపిక

ఉంగుటూరు : తణుకు బాలుర హైస్కూల్‌లో గురువారం జిల్లా స్థాయి అండర్-14, 17, బాల బాలికల త్రో బాల్ పోటీలలో కైకరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. బి.కార్తిక్, ఉల్లిబోయిన మేరీ, చోడే లాస్య, త్రో బాల్‌లో మౌనిక జిల్లా స్థాయిలో విజయం సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యాయులు గుళ్ల ప్రసాదరావు తెలిపారు.

పలు ఆశ్రమాలకు బియ్యం అందజేత

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

పట్టణంలో ఉన్న అమ్మానాన్న వికలాంగుల ఆశ్రమం, సీతామహాలక్ష్మి స్వచ్ఛంద సేవా సంస్థ, అమ్మ ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థలకు డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి షేక్ మాబు సుభాని ఆర్థిక సహకారంతో బియ్యం పంపిణీ చేశారు. గురువారం డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి షేక్ మాబు సుభాని తనయురాలు షేక్ దిల్షాద్ ఎనిమిదవ పుట్టినరోజు పురస్కరించుకొని ఆశ్రమాలకు బియ్యం ప్యాకెట్లు, స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టణ పౌర సమాఖ్య జంగారెడ్డిగూడెం కార్యదర్శి వంగ గోపి మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం పట్టణ, మండల పరిధిలో ప్రజలందరూ వేడుకలను సేవాశ్రమాల్లో జరుపుకోవడం వల్ల ఆశ్రమాలు నిర్వహించే వారికి చేదోడుగా ఉంటుందని తెలిపారు. షేక్ మహబూబ్ సుభాని కుమార్తె పుట్టినరోజు సందర్భంగా గత ఐదు సంవత్సరాలుగా ఆశ్రమాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దిల్షాద్ అన్నలు అన్వర్, యోగేంద్ర, డివైఎఫ్ఐ కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

'దాకే' ఫౌండేషన్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - పోలవరం

దాకే అభిమన్యుడు ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను దాకే కుటుంబ సభ్యులు చేపడుతున్నారని ఎంఎల్‌ఎ బాలరాజు తెలిపారు. పాత పట్టిసీమ గ్రామంలో దాకే అభిమన్యుడు 16వ వర్ధంతి వేడుకను దాకే కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలవరం ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, పోలవరం ఎంపిపి సుంకర వెంకటరెడ్డి, పోలవరం ఎంఆర్ఒ బి.సుమతి విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ప్రతినెలా వృద్ధులకు భోజన సదుపాయం కూడా కల్పిస్తున్నారన్నారు. తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు చౌదరి మాట్లాడుతూ దాకే అభిమన్యుడు గొప్ప విద్యావేత్తని, ఎంతో ఉన్నతమైన వ్యక్తిత్వం ఉన్నవాడని కొనియాడారు. అనంతరం వారిని దాకే కుటుంబ సభ్యులు సన్మానించి, దాకే ఫౌండేషన్ జ్ఞాపికను అందజేశారు. వృద్ధులకు బట్టలు పంపిణీ చేశారు. పట్టిసీమ యువకులకు క్రికెట్ కిట్లును, వాలీబాల్ కిట్లును అందజేశారు. సుమారు 2000 మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్, బొల్లిన నిర్మల కిషోర్, ఎఎంసి ఛైర్మన్ కరాటం సీతాదేవి, టిడిపి పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు, డైరెక్టర్లు దాకే మంగాయమ్మ పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది చంద్రబాబే : టిడిపి

ప్రజాశక్తి - చింతలపూడి

రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది చంద్రబాబునాయుడేనని చింతలపూడి నియోజకవర్గ టిడిపి యువనాయకులు సొంగా రోషన్ కూమర్ తెలిపారు. మండలంలోని ఊటసముద్రం గ్రామపంచాయతీలోని కంద్రికగూడెంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ 'బాబుతో నేను' కరపత్రాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సొంగ రోషన్ కుమార్, తెలుగు మహిళా నాయకురాలు యాళ్ల లీలా ప్రశాంతి మాట్లాడుతూ ముఖ్యంగా యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇప్పించి, ఉద్యోగాలు ఇప్పించిన మంచి విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడని తెలిపారు. అనంతరం ఇటీవల మృతి చెందిన కలపాల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

టి.నరసాపురం : రాష్ట్రంలో అరాచక పాలనకు చమరగీతం పాడాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీరామ మూర్తి అన్నారు. మండలంలోని కె.జగ్గవరం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం టిడిపి మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కేతవరం ఉప సర్పంచి భీమవరపు జగన్మోహన రావు పాల్గొన్నారు.

ముసునూరు : నిజాయితీని నిర్బంధించి అవినీతి రాజ్యమేలుతోందని నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్‌ఎ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం సూరేపల్లి గ్రామంలో బాబుతో నేను కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు పాల్గొన్నారు.

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ఏలూరు టౌన్ : మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్ ఫ్రీ సూపర్ హీరోలుగా ఉండాలని నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గొళ్ళమూడి శేఖర్ బాబు కోరారు. నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో ఏలూరు రామచంద్రరావుపేటలోని ఈదర సుబ్బమ్మ దేవి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహనా కార్యక్రమాన్ని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్స్ బి.నెహేమియా, డి.రజిత, యస్.జాకబ్ రాజు పాల్గొన్నారు.

ఏలూరు రూరల్ ఎస్ఐగా రాజారెడ్డి

ఏలూరు స్పోర్ట్స్ : ఏలూరు రూరల్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడేందుకు పూర్తిస్థాయిలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కృషి చేస్తానని ఏలూరు రూరల్ ఎస్ఐ రాజారెడ్డి తెలిపారు. ఏలూరు నగరంలోని ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో గురువారం రూరల్ ఎస్ఐగా రాజారెడ్డి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం భీమవరం స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐగా పనిచేస్తున్న ఆయన సాధారణ బదిలీలలో ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బదిలీపై వచ్చారు.

CHANGE OF NAME

I BANDARU LALITHA KUMARI W/O KATAKAMSETTI JITHENDRA, D.NO 1-93, KATAKAMSETTI VARI STREET, LB CHERLA POST, NARASAPURAM (M), W.G.DT.AP, I HAVE CHANGED MY NAME FROM KATAKAMSETTI LALITHA KUMARI (OLD NAME) TO BANDARU LALITHA KUMARI (NEW NAME) HENCE AFTER ALL MY DOCUMENTS AND CORRESPONDENCE WILL BE CONTINUE WITH MY NEW NAME BANDARU LALITHA KUMARI

అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

ప్రజాశక్తి - మండవల్లి

అవినీతి రహిత భారతదేశాన్ని నిర్మించడానికి సమాచారహక్కు చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు ఎల్ఎస్.భాస్కరరావు స్పష్టం చేశారు. సమాచారహక్కు చట్టం 18వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన మండవల్లిలో ఆర్‌టిఐపై అవగాహనా ర్యాలీని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో పారదర్శకత, జవాబుదారీతనం తెచ్చేందుకు 2005లో భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా ప్రజలు ప్రభుత్వ పాలనలో భాగస్వామ్యం కావడానికి, ప్రభుత్వం చేస్తున్న పనులు ప్రజలు స్వయంగా పర్యవేక్షించడానికి వీలు పడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకొని, అవినీతి రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలని కోరారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు పి.అప్పారావు, ప్రధానోపాధ్యాయులు పివిఎస్-ఎస్ జి.ప్రసాద్, కార్యవర్గ సభ్యులు బండారు వెంకయ్య, ఎలకపల్లి బేబీ సరోజిని, పొన్నూరు రామచంద్రరావు, బండి రంగారావు, ఉపాధ్యాయులు పి.పెరుమాళ్ల పాల్గొన్నారు.

రాయితీలను రైతులు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ఉద్యాన శాఖ అందించే వివిధ రకాల రాయితీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన శాఖాధికారిణి ఆర్.నవీన గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ ద్వారా పండ్ల, కూరగాయల, పూల తోటలను పెంచడానికి రాయితీ సౌకర్యం వుందని తెలిపారు. అదే విధంగా రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లకు కూడ రాయితీ అవకాశం వుందన్నారు. రాష్ట్రీయ కృషి యోజన పథకంలో భాగంగా బొప్పాయి, అరటి పంటలకు కూడ హెక్టార్ చొప్పున రాయితీ సౌకర్యం వున్నట్లు తెలిపారు. అదేవిధంగా కొబ్బరి నర్సరీలకు కూడా రాయితీ సౌకర్యం కల్పించామన్నారు. ఇన్ని రకాల పథకాలలో రైతులకు అవసరమైన పంటలకు స్థానిక రైతు భరోసా కేంద్రాలను సందర్శించి, వ్యవసాయ భూమికి సంబంధించిన నకలును అందజేసి, ఉద్యానశాఖ అందించే పథకాలను సద్వినియోగం చేసుకోగలరని ఆమె తెలిపారు.

కావలెను

ప్రజాశక్తి దినపత్రికకు దిగువ కేంద్రాల్లో విలేకరులు కావలెను.
ఏలూరు కల్చరల్, ఏలూరు సిటీ, భీమవరం టౌన్, తాడేపల్లిగూడెం టౌన్, నరసాపురం అర్బన్, తణుకు టౌన్, నూజివీడు టౌన్
రూరల్ : జంగారెడ్డిగూడెం, చింతలపూడి, ఏలూరు, వేలేరుపాడు, కుక్కునూరు, కెఆర్.పురం ఐటిడిఎ, నరసాపురం, తాడేపల్లిగూడెం, కైకలూరు, దెందులూరు, పెదవేగి, పెదపాడు, నిడమర్రు, లింగపాలెం, అత్తిలి, ఇరగవరం, పెంటపాడు
విద్యార్హత: ఇంటర్
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
ఎడివిటి ఎగ్జిక్యూటివ్: నూజివీడు
మార్కెటింగ్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
ఇంటర్వ్యూ తేదీ: 14-10-23 శనివారం ఉదయం పది గంటలకు
ప్రదేశం: ప్రజాశక్తి కార్యాలయం, పవర్‌పేట, ఏలూరు
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్స్
సెల్: 9949366196, 8919170815, 9490099168

కార్యకర్తలకు అండగా టిడిపి

జంగారెడ్డిగూడెం : కార్యకర్తల కుటుంబాలకు టిడిపి అండగా ఉంటుందని చింతలపూడి నియోజకవర్గ యువ నాయకులు బొమ్మాజి అనిల్ తెలిపారు. మండలంలోని పేరంపేట గ్రామంలో ఇటీవలే మరణించిన టిడిపి కార్యకర్తలు భీమడోలు వెంకయ్య, భీమడోలు బ్రహ్మయ్య, కట్టవపొదలవారిగూడెం గ్రామానికి చెందిన గొల్లపల్లి గంగయ్య, శ్రీనివాసపురంలో పులపాకుల రాజశేఖర్, పంగిడిగుడెం గ్రామంలో భేతాళ సువార్త, భేతాళ ప్రసాదరావు, ముళ్లపూడి సత్యనారాయణమ్మ, లక్కవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దె వెంకట సుబ్బారావు తండ్రి గద్దె హనుమంతరావు కుటుంబాలను పరామర్శించారు. గురువారం టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలను బొమ్మజి అనిల్ పరామర్శించి, ఒక్కొక్క కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ ఘంటా మురళీ రామకృష్ణ, ఆకుమర్తి రామారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ఉద్యోగ అవకాశం
ఆఫీసు అసిస్టెంట్
ఏలూరు కేంద్రంగా పనిచేయుటకు కావలెను.
విద్యార్హత:
ఏదైనా డిగ్రీ/ఇంటర్ పూర్తిచేసి కంప్యూటర్‌పై అవగాహన కలిగి ఉండాలి.
అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
ఆసక్తి గలవారు పూర్తి వివరాలతో బయోడేటాను మెయిల్ చేయండి
wgpraja@gmail.com
సంప్రదించాల్సిన నెంబర్లు 94900 99177, 94900 99186

నేడు 'ఆటో నగర్' ఎన్నికలు

ఏలూరు టౌన్ : ఏలూరు టౌన్ ఆటో మొబైల్ మెకానిక్స్ అసోసియేషన్ ఎన్నికలు ఈనెల 13వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆటోనగర్‌లో జరుగుతాయని ఏలూరు ఎన్నికల కమిటీ అధికారి మల్లవరపు రంగారావు తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క సభ్యుడు ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును రహస్య బ్యాలెట్ ద్వారా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్నికల సహాయ సిబ్బంది ఉప్పులూరి హేమ శంకర్, శాయన అభిలాష్ కుమార్ పాల్గొన్నారు.

టి.నరసాపురం ఇఒపిఆర్‌డిగా రాంప్రసాద్

టి.నరసాపురం : మండల ఇఒపిఆర్‌డిగా ఎంవిఎస్ రాంప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉంద్రాజవరం మండలం మోర్త గ్రామపంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శిగా పనిచేసిన ఆయన పదోన్నతపై వచ్చారు.

భీమవరం పురపాలక సంఘం

ఆర్.ఓ.సి. నం. 12(1744533)/2019/డి.బి తేది.12-10-2023

భీమవరం పురపాలక సంఘ పట్టణ పరిధి పురపాలక సంఘములో షార్టు టెండరు నోటీసు నెం. 9(1-10)/BHI/జనరల్/NPS/2023-24/E1/E2 లోని జనరల్ ఫండ్స్ నుండి 10 పనులకు సంబంధించి రూ. 47.49 లక్షలకు గాను ఇ-ప్రొక్యూరుమెంటు ద్వారా టెండర్లు జి.వో.ఎమ్.ఎస్. నెం.94 లేక దానిపై ఇతర అనుబంధ జి.వోల ప్రకారం రిజిష్టరు కాంట్రాక్టర్ల నుండి కోరబడుచున్నవి. మిగిలిన వివరములు ఇ-ప్రొక్యూరుమెంటు మార్కెట్టు www.tender.apeprocurement.gov.in లేదా కమిషనరు, భీమవరం పురపాలక సంఘం, ప॥గో॥జిల్లా (సెల్: 9849906540, 9849906543) వారిని సంప్రదించగలరు.

సం/- కమిషనరు
భీమవరం పురపాలక సంఘం

వేలం ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, నూజివీడులో
ఇ.పి. 13/2017 ఇన్
ఓ.యస్. నెం. 925/2015

బిట్వీన్:
పుట్టా సురేంద్రబాబు -డి. హెచ్. ఆర్.
మరియు
రుద్రరాజు సీతారామాంజనేయరాజు -జె. డి. ఆర్

కృష్ణా జిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా, నూజివీడు మండలం, రావిచర్ల గ్రామపంచాయితీ, రావిచర్ల గ్రామ ఆర్.యస్. నెం. 294/1 దాఖలా య. 1-62 సెంట్లులలో అనిర్ధిష్టపు సగ భాగమును పై తెలిపిన జె.డి.ఆర్. యొక్క సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో వుండి ఈ డిక్రీ బాకీ క్రింద జప్తు ఛార్జి కాబడి, వేలం కావలసియున్న ఆస్తికి హద్దులు.
తూర్పు: గారపాటి నాగేశ్వరరావు గారి ఆస్తి.
దక్షిణం: మరీదు రామశాస్త్రులు గారి ఆస్తి.
పడమర: బెజవాడ శ్రీనివాసరావు గారి ఆస్తి.
ఉత్తరం: రోడ్డు.
డి. హెచ్.ఆర్. విలువ: రూ. 8,00,000/-
అమీనా విలువ: రూ. 15,00,000/-

పైన తెలిపిన ఆస్తిని శ్రీ కోర్టు వారు ది. 30-10-2023 తేదీన ఉదయం 10.30 ని॥లకు బహిరంగ వేలం వేయుదురు. కావున కావాల్సినవారు పాడుకొనవచ్చును.
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

యమ్.రమేష్
డి. హెచ్. ఆర్. తరపు న్యాయవాదులు
నూజివీడు, సెల్: 9440257636

డాక్యుమెంట్లు పోయినవి

నా క్లయింటు ఏలూరు నగరం, కొత్తపేట, కాపురస్తుడు **కీర్తి వెంకటేశ్వరరావు గారి కుమారుడు కీర్తి శ్రీనివాసరావు అనే శ్రీనివాస సత్యనారాయణ** నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయునది..,

ది.09-10-2023వ తేదీన నా క్లయింటు తన యొక్క డాక్యుమెంట్లు అనగా 1) నా క్లయింటు పేర వారి తల్లి గారు అయిన కీర్తి మహాలక్ష్మి గారు ది.04-11-1995వ తేదీన దఖలు పరచి ఏలూరు రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేయించిన దస్తావేజు నెం. 7337/1995 2) నా క్లయింటు తండ్రి గారైన కీర్తి వెంకటేశ్వరరావు గారు పచ్చిపులుసు అప్పల నరశింహారావు గారి దగ్గర ది.15-06-1982వ తేదీన క్రియం పొంది, ఏలూరు రిజిస్టారు వారి ఆఫీలులో రిజిష్టరు అయిన దస్తావేజు నెం. 4561/1982 మరియు కొన్ని ఇతర పేపరులను జిరాక్సు తీయించు నిమిత్తం చేతి సంచిలో పెట్టుకొని తన స్కూటర్ పై జిరాక్సు తీయించు నిమిత్తం ఆర్.ఆర్. పేటలోని ప్రభావతి హాస్పటల్ రోడ్డులో ఉన్న జిరాక్సు షాపు వద్దకు వెళ్ళి చూడగా తన స్కూటర్‌కి తగిలించిన దస్తావేజులు ఉంచిన సంచి కనిపించ లేదనియున్నూ, వెంటనే వచ్చిన దారిలో వెళ్ళి వాకబు చేయగా, ఎవ్వరూ చూడలేదు అని చెప్పియున్నారని తెలియపరిచినారు. సదరు డాక్యుమెంట్లు కలిగిన సంచి ఎవ్వరికైననూ దొరికిన ఎడల నా ఈ క్రింది అడ్రసుకు తెలియపరచవలసిందిగా విజ్ఞప్తి చేయుచున్నాను.

ఆచంట వెంకటేశ్వరరావు
ఏలూరు, అడ్వకేట్, ఆర్.ఆర్. పేట,
12-10-23. ఏలూరు. సెల్: 94401 86699

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A.No. 44/2020 in E.P.No. /2020 in F.D.I.A.No. 1676/2012 in O.S.No. 203/2003

పిటీషనరు:
చేకూరి రామకృష్ణ
రెస్పాండెంట్లు:
1) అల్లూరి సీతమ్మ వగైరా

పై నెంబరు ఇ.ఎ.నెం. 44/2020 పిటీషనులో, రెస్పాండెంట్లు 10) యిందుకూరి వెంకట సుబ్బరాజు, తండ్రి: సత్యనారాయణ రాజు, అర్ధవరం, గణపవరం మండలం, TPG PJCJC, 13) చేకూరి వెంకట రామకృష్ణంరాజు, 14) చేకూరి మురళి కృష్ణంరాజు, తండ్రి: వెంకట రామకృష్ణంరాజు, మొగలు చెట్టు సెంటర్ దగ్గర, పాలకోడేరు, పాలకోడేరు మండలం, భీమవరం PJCJC అను వారికి నోటీసులు కోర్టు ద్వారాన్ను, రిజిష్టరు పోస్టు ద్వారాను అమలు జరగనందున Substituted సర్వీసు ద్వారా అమలు జరుపుటకు గాను **ది.09-11-2023వ సం॥రం తేదీకి వాయిదా వేసినారు. కావున 10, 13, 14 రెస్పాండెంట్లు సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టులో హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల 10, 13, 14 రెస్పాండెంట్లు పరోక్షమందు పై పిటీషను తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

దాసరి ఏకాంత్
అడ్వకేట్, తాడేపల్లిగూడెం.
సెల్: 98857 73399

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A.No. 43/2020 in E.P.No. /2020 in F.D.I.A.No. 1676/2012 in O.S.No. 203/2003

పిటీషనరు:
అల్లూరి సీతమ్మ
రెస్పాండెంట్లు:
1) అల్లూరి గనెమ్మ (డైడ్)
2) అల్లూరి సత్యనారాయణరాజు (డైడ్)
3) అల్లూరి సుబ్బలక్ష్మి వగైరా

పై నెంబరు ఇ.ఎ.నెం. 43/2020 పిటీషనులో, రెస్పాండెంట్లు 9) యిందుకూరి వెంకట సుబ్బరాజు, తండ్రి: సత్యనారాయణ రాజు, అర్ధవరం, గణపవరం మండలం, TPG PJCJC, 13) చేకూరి వెంకట రామకృష్ణంరాజు, 14) చేకూరి మురళి కృష్ణంరాజు, తండ్రి: వెంకట రామకృష్ణంరాజు, మొగలు చెట్టు సెంటర్ దగ్గర, పాలకోడేరు, పాలకోడేరు మండలం, భీమవరం PJCJC అను వారికి నోటీసులు కోర్టు ద్వారాన్ను, రిజిష్టరు పోస్టు ద్వారాను అమలు జరగనందున Substituted సర్వీసు ద్వారా అమలు జరుపుటకు గాను **ది.09-11-2023వ సం॥రం తేదీకి వాయిదా వేసినారు. కావున 9, 13, 14 రెస్పాండెంట్లు సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టులో హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల 9, 13, 14 రెస్పాండెంట్లు పరోక్షమందు పై పిటీషను తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కాళ్ళకూరి కుసుమ హరనాథ్
అడ్వకేట్, తాడేపల్లిగూడెం.
సెల్: 99639 54564

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఏలూరు, వెస్ట్ గోదావరి
ఇ.పి. నెం. 14/2023 ఇన్
ఒ.ఎస్. నెం. 29/2022

బిట్వీన్:
పెంట సంజీవరావు -డిక్రీ హోల్డరు
మరియు
1. నల్ల సన్యాసిరావు (డైడ్)
2. నల్ల రవి వర్మ
3. నల్ల విజయ్ వర్మ -జెడిఆర్స్ నెం. 1 టు 3
టు:
1. నల్ల రవి వర్మ, తండ్రి: (లేటు) సన్యాసిరావు, హిందూ, వయస్సు 25 సం॥లు, ప్రైవేటు ఉద్యోగము, నివాసము: డోర్ నెం. 2-9, వడ్డిగూడెం రోడ్, వినాయకుడి గుడి వద్ద, సత్యవోలు గ్రామము, పెదపాడు మండలం, వెస్ట్ గోదావరి జిల్లా, సెల్: 9182882084. -జెడిఆర్ నెం.2
2. నల్ల విజయ్ వర్మ, తండ్రి: (లేటు) సన్యాసిరావు, హిందూ, వయస్సు 25 సం॥లు, ప్రైవేటు ఉద్యోగము, నివాసము: డోర్ నెం. 2-9, వడ్డిగూడెం రోడ్, వినాయకుడి గుడి వద్ద, సత్యవోలు గ్రామము, పెదపాడు మండలం, వెస్ట్ గోదావరి జిల్లా, సెల్: 6300171979. -జెడిఆర్ నెం.3

పై తెలిపిన దావా అమలు పిటీషనులో మీరు జెడిఆర్ నెం. 1కు జెడిఆర్స్ నెం. 2 & 3 వారలై ఉన్నారు. అందు మీ హాజరు నిమిత్తము **ది. 6-11-2023న ఉదయం 10.30 ని॥లకు** మీరు కోర్టు వారి ఎదుట మీ ప్రతివాదనకు సంబంధించిన యావత్తు దస్తావేజులతో సహా హాజరు కావలసినదిగా, లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఏలూరు **షేక్ బాజి,** అడ్వకేట్
ది.12-10-23 ఏలూరు, సెల్:8341139575